తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
8 ఏప్రిల్ 2024
పేజీలు : 08








## చేవెళ్ల ప్రజలకు చేయూతనిచ్చిన
# జనజాతర

### కిక్కిరిసిన తుక్కుగూడ... కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

- లక్షలాదిగా తరలొచ్చిన కార్యకర్తలు.. అంతా తానై వ్యవహరించిన ఆర్ఆర్
- న్యాయపత్రం పేరిట జాతీయ స్థాయి మ్యానిఫెస్టో విడుదల
- చేవెళ్ల సీటు గెలుస్తామని ధీమా

*చేవెళ్ల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర చేయూతనిచ్చినట్టు కనిపిస్తోంది. శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నిర్వహించిన తుక్కుగూడ బహిరంగ సభ కిక్కిరిసిపోయింది. కాంగ్రెస్ శ్రేణులంతా కదం తొక్కారు. పార్టీ కార్యకర్తలు లక్షలాదిగా తరలిరాగా.. చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి. రంజిత్ రెడ్డి కార్యక్రమ నిర్వహణలో అంతా తానై వ్యవహరించారు. న్యాయ పత్రం పేరిట జాతీయ స్థాయి మ్యానిఫెస్టో విడుదల చేయడంలో క్యాడర్‌లో మంచి జోష్ వచ్చిందని పొలిటికల్ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో చేవెళ్ల సీటు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు హస్తం పార్టీ అగ్రనేతలు.*

**రంగారెడ్డి/చేవెళ్ల (జనంసాక్షి) :**
అసెంబ్లీ ఎన్నికలకు అచ్చొచ్చిన తుక్కుగూడ నుంచే హస్తం పార్టీ లోక్‌సభ ఎన్నికలకు జంగ్ సైరన్ మోగించింది. కొద్ది నెలల క్రితం గెలిచి తీరతాం.. అధికారంలోకి వస్తామంటూ ఆ సభ సాక్షిగా ప్రతినబూనిన ఆ పార్టీ అగ్రనేతలు, మరోసారి అదే రకంగా ఇండియా కూటమి అధికారంలోకి రావటం ఖాయమంటూ నొక్కి చెప్పారు. ప్రధాని మోడీ, ఆయన పార్టీ బీజేపీ వద్ద సీబీఐ, ఈడీలాంటి సంస్థలుంటే, తమ వద్ద ప్రజల పట్ల ప్రేమ, స్వచ్ఛత ఉన్నాయనీ, అవే తమకూ తమ పార్టీకి కొండంత అండంటూ వారు కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపారు. సమభావన, సమ న్యాయమే తమ అసలు సిసలు సిద్ధాంతాలనీ, ఆ విజయ రహస్యాల ఆధారంగానే ఈసారి ఢిల్లీ పీఠంపై కాంగ్రెస్ జెండాను ఎగరేయబోతున్నామని వారు జోస్యం చెప్పారు. లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నేతృత్వంలో శనివారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఆ పార్టీ నిర్వహించిన జన జాతర బహిరంగ సభకు జనం లక్షలాదిగా తరలొచ్చారు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకూ, భద్రాచలం నుంచి సంగారెడ్డి వరకూ హస్తం పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున వాహనాల్లో జన జాతరకు తరలారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి తదితరులు ఈ సభలో పాల్గొని ప్రసంగించారు.

జన జాతరలో ముఖ్య వక్తగా ప్రసంగించిన రాహుల్ గాంధీ... తుక్కు గూడ నుంచే న్యాయపత్రం పేరిట కాంగ్రెస్ జాతీయ స్థాయి మ్యానిఫెస్టోను విడుదల చేయటం ద్వారా యావత్ దేశం దృష్టిని ఆకర్షించారు. యువ న్యాయం, భాగస్వామ్య న్యాయం, మహిళా న్యాయం, రైతు న్యాయం, కార్మిక న్యాయం... అనే ఐదు అంశాల ను ఇందులో ప్రస్తావించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చినట్టుగానే జాతీయ స్థాయిలోనూ ప్రకటించిన వాగ్దానాలను కచ్చితంగా అమలు చేసి తీరతామంటూ ఆయన భరోసానిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపైనా, ప్రధాని మోడీపైనా ఈ సందర్భంగా ఆయన వ్యంగ్యాస్త్రాలను సంధించారు. బీజేపీని ఆయన ఒక వాషింగ్ మిషన్‌గా అభివర్ణిస్తూ ఆయన ఎద్దేవా చేశారు. దేశంలోని ప్రతిపక్ష నేతలు, విపక్ష పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులందర్నీ కాషాయ పార్టీ అవినీతి పరులంటూ ముద్ర వేస్తోందీ, కానీ వారిలో ఎవరైనా ఆ పార్టీలో చేరితే మాత్రం మరకలన్నీ పోయి పవిత్రులవుతున్నారంటూ సైటైర్లు విసిరారు. సీఎం రేవంత్ సైతం... బీజేపీపై విరుచుకుపడ్డారు. నమో అంటే నమ్మించి మోసం చేయటమేనని ఘాటుగా విమర్శించారు. పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న ఆపార్టీ, తెలంగాణకు ఒరగబెట్టింది గుండు సున్నా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలేమయ్యాయంటూ ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఏపీలో కలిపి అన్యాయం చేశారంటూ వాపోయారు. అందువల్ల ఎంపీ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని బీజేపీ వాళ్లు ఓట్లడుగుతారంటూ సీఎం నిలదీశారు. జూన్ నాలుగున హస్తినలో ఇండియా కూటమే అధికారంలోకి రాబోతోందని ఆయన జోస్యం చెప్పి, కాంగ్రెస్ శ్రేణులను ఉత్సాహ పరిచారు. వారిలో జోష్ నింపారు.

### జాతీయ స్థాయిలో ఉత్సాహం

మొత్తం మీద అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర కాంగ్రెస్‌కు జవసత్వాలిచ్చిన తుక్కుగూడ... ఇప్పుడు జాతీయ స్థాయిలో ఆ పార్టీకి మరింత బలాన్ని ఇచ్చింది. ఇప్పటికే తెలంగాణలో అధికారం చేపట్టి, మాంచి ఊపులో ఉన్న ఆ పార్టీ, ఇప్పుడు ఈ సభ ద్వారా అత్యధిక లోక్‌సభ సీట్లను గెలుచుకోగలననే విశ్వా సాన్ని నింపుకుంది. ఎన్నికల షెడ్యూల్, విపరీతమైన బిజీ వల్ల ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత ప్రియాంకా గాంధీ సభకు గైర్హాజరైనా ఆ లోటును భర్తీ చేస్తూ రాహుల్, రేవంత్ ప్రసంగాలు కొనసాగాయి. ఏ రకంగా చూసినా ఈ సభ రాష్ట్ర కాంగ్రెస్‌కు మరింత బూస్టును ఇచ్చిందని చెప్పక తప్పదు.

## అల్కాపూర్‌లో భాజపా అభ్యర్థి సతీమణి కొండా సంగీత రెడ్డి ప్రచారం



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 7 (జనం సాక్షి) :**
జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల భాజపా అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీత రెడ్డి ప్రచారం నిర్వహించా రు. ఆదివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్షిప్‌లోని మహాత్మా గాంధీ పార్కులో భాజపా పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి మద్దతుగా ఆయన సతీమణి సంగీత రెడ్డి వాకర్స్ ను యోగ, బ్యాడ్మింటన్ వారితో కలిసి దేశంలో భాజపా తో అభివృద్ధి పథంలో దూసుకు పోయే విధంగా మోదీ పరిపాలన సాగిస్తున్నారని, చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మణికొండ ప్రాంతంలో ని రోడ్లు, వీధి దీపాలు, దోమల బెడద, కొన్ని సమస్యలను, అర్బన్ డెవలప్మెంట్ ప్రాంత మంతా అభివృద్ధి జరిగేలా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కె.నరేందర్ రెడ్డి, మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు సి బీరప్ప, కో ఆప్షన్ మెంబర్ లక్ష్మీ , నాయకులు శంకర్ సింగ్, వేణు, కె. శ్రీనివాస్ రెడ్డి, అనిత దేవి, స్రవంతి, ఆనందరావు, శివరాం రెడ్డి, వినోద్, శివ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### ఇఫ్తార్ విందులు
## మత సామరస్యానికి ప్రతీక

- రాష్ట్ర మైనార్టీ రెసిడెన్షియల్ విభాగం చైర్మన్ ఫయిమ్ ఖురేషి
- ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, రంజిత్ రెడ్డి

5



# మూడవసారి ప్రధాని నరేంద్రమోడీ : ఈటల రాజేందర్



**కీసర, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి పునాదులు అని, వారి కష్టాల్ని మరిచి పోకూడదని బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ భూత్ స్థాయి కార్యకర్తల సమావేశం శనివారం సాయంత్రం అంతాయపల్లి లోని ఎస్.ఎన్.ఆర్ కన్వెన్షన్‌లో జిల్లా అధ్యక్షులు పట్లోళ్ళ విక్రంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాజేందర్ మాట్లాడుతూ..బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి పునాదులు అని, వారి కష్టాల్ని మరిచిపోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండలంలోని యాద్గార్ పల్లి నుండి అనేక మంది కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు ఎల్.లింగం, జి.ప్రవీన్, జి.నవీన్, జి.రమాకాంత్, కె.బాలేష యాదవ్, కె.చిత్తారి యాదవ్, బి.సురెష యాదవ్, పి.నరేందర్ యాదవ్, పి.జీవన్ యాదవ్, పి.నాగరాజ్ యాదవ్, ఎ.ఆర్ నాగేష, ఎ.ఆర్ రఘు, ఇ.శ్రీకాంత్ ముదిరాజ్, ఆర్.మురళి కృష్ణ గౌడ్, పి.నర్సంహ్మా ముదిరాజ్, జె.బాలకృష్ణ,కె.శ్రీరాములు, ఆర్.సత్యనారయణ తదితరులు మండల అధ్యక్షులు దేశం మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రధాని నరేంద్రమోడీ మూడవసారి ప్రధాని కావాలని అందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాల తిరుమలరెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, బోడ శ్రీనివాస్ రావ్, నగేష్, మెట్టు కృష్ణ, అయిలయ్య, చినంగిని సుధాకర్, దొబ్బల శ్రీశైలం, కొల్కూరి నగేష్, వంగేటి బాపిరెడ్డి, కోల బాల్ రాజ్ యాదవ్, కందికొండ చంద్రశేఖర్ గౌడ్, దుర్గేష్, మహేందర్, పవన్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహ్మా చారి, బాలేష్, యు.నర్సింహ్మాచారి, టి.కృష్ణ టి.సత్యనారయణ,డి.వెంకటేష్ గౌడ్, ఆర్.శ్రీకాంత్ గౌడ్, బి.వెంకటేష్ యాదవ్, జె.రవిందర్ ముదిరాజ్, డి.రాజ్ ముదిరాజ్, బి.వెంటేష్ యాదవ్, పి.వెంకటేష్ ముదిరాజ్, డి.సత్తిష్ పాల్గొన్నారు.

## విశ్వకర్మ ఆధ్వర్యంలో నూతన పంచాంగం ఆవిష్కరణ



**శామీర్ పేట (జనంసాక్షి) :** విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నూతన పంచాంగం ఆవి ష్కరించారు. మండల కేంద్రం మూడు చింతలపల్లి లోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద ఆదివారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఉగాది నూతన పంచాంగం ఆవిష్కరించారు. ఈ కార్య క్రమానికి రాష్ట్ర విశ్వకర్మ ఐక్య సంఘ అధ్యక్షుడు ఎర్రోజి భిక్షపతి చారి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు భాషపల్లి రమేష్ చారి, మూడు చింతలపల్లి మండల్ డిప్యూటీ తాసిల్దార్ నాగజ్యోతిలు ముఖ్యఅతిథిగా పాల్గొని పంచాంగం పుస్తకాలను, ఉగాది పండుగ సరుకులు పంపిణీ చేశారు. విశ్వ కర్మ సంఘానికి మూడు చింతలపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణా రెడ్డి ఉగాదికి కావలసిన సరుకులను ఉచితంగా అందజేశారు. ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద ప్రతి ఆదివారం అన్నదానం చేపడుతున్నట్లు తెలిపారు. దీనికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో విశ్వకర్మ ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి అనంతోజి బ్రహ్మ చారి, మల్కాజ్గిరి మండల అధ్యక్షులు బంగారు మల్లేష్ చారి, శామీర్ పేట్ మండల అధ్యక్షులు బాలకృష్ణ చారి, సంఘం నాయకులు శ్రావణ చారి, భక్తులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అవసరమగు ఈవీఎం యంత్రాలు నేడు తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్‌కు రాక

- సెయింట్ మార్క్ పాఠశాల స్ట్రాంగ్ రూమ్ లో ఈవీఎంల భద్రత
- సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు



**తాండూరు ఏప్రిల్ 7(జనంసాక్షి):** మే 13న నిర్వహించబోయే పార్లమెంటు ఎన్నికలకై తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు అవసరమగు 277 ఈవిఎం యంత్రాలు మరియు రిజర్వ్ ఈవీఎం యంత్రాలు సోమవారం ఉదయం వికారాబాద్ లోని ఈవీఎం గోడౌన్ నుండి తాండూర్ లోని సెయింట్ మార్క్ పాఠశాలలో గల స్ట్రాంగ్ రూమ్ కు వచ్చును. కావున సోమవారం ఉదయం 11 గంటలకు తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ లోని రాజకీయ ప్రతినిధులు, రావాల్సిందిగా ఆహ్వానం పలికారు.

# తండ్రి బాటలో తనయుడు

### కాంగ్రెస్ గూటికి కార్పొరేటర్ చందర్ గౌడ్



**మేడిపల్లి ఏప్రిల్ 7 (జనం సాక్షి) :**బోడుప్పల్ మూడో డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు... ఆదివారం రోజున మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద కార్పొరేటర్ చందర్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.. అనంతరం కార్పోరేటర్ మాట్లాడుతూ.... 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితునై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని... నా డివిజన్లో మరింత అభివృద్ధి పనులను ఇన్చార్జి అయిన వజ్రష్ యాదవ్ సహకారంతో చేస్తానని అన్నారు.. కార్పొరేటర్ చందర్ గౌడ్ తనయుడు కొత్త విక్రమ్ గౌడ్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, పోగు ల నరసింహారెడ్డి ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్ పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో చేవెళ్ల భాజపా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 7(జనం సాక్షి)** పార్లమెంట్ ఎన్నికల్లో లో భాగంగా రాజేంద్రనగర్ భాజపా ఆద్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా రాజేంద్రనగర్ అంబెడ్కర్ నగర్ కాలనీ మాణిక్యమ్మ కాలనీ లో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ 10 సంవత్సరాల్లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ అసాధారణ, నీతివంతమైన పాలన లో వివక్ష లేకుండా అభివృద్ధి పనులు, పథకాలు అమలు జరుగుతున్నాయని, రాజేంద్రనగర్ నియోజకవర్గం లో పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగాలంటే ఈ దఫా పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బాబురావు, ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, బండారి బాలకృష్ణ, పసుపుల సందీప్ ముదిరాజ్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఎంతో దోహదం





- బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మేన్ బిలకంటి శేఖర్రెడ్డి
- నందివనవర్తిలో క్రికెట్టు టోర్నమెంటు చలి వేంద్రం ప్రారంభం

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 7 (జనంసాక్షి):** క్రీడలు మాన సిక ఉల్లాసానికి, శరీర ధారుఢ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని బి ఎన్ రెడ్డి ట్రస్ట్ చెర్మెన్ బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాచారం మండల పరిధిలోని నందివనవర్తి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని క్రికెట్టు టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం గ్రామంలో చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో గ్రామంలోని యువతకు మేలు చేకూరుతుంది అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికి తియడానికి తన వంతు సాయంగా ప్రతి సంవత్సరం క్రికెట్టు టోర్నమెంటు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. యువతి యువకులు కులమతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా అందరు క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఈ విషయాన్ని యువకులు గ్రహించాలని అన్నారు. అనంతరం గ్రామంలో వేసవిలో నిటి ఎద్దడి తీవ్రంగా ఉంది. ప్రజల దాహాన్ని తీర్చ తీర్చడానికి చలి వేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నూకం మహేందర్, ఒరుగంటి శేఖర్, క్రీడాకారులు తదితరులు పాల్గోన్నారు.

# వైభవంగా ప్రారంభమైన భద్రాచలం మహాపాదయాత్ర

### కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజల అనంతరం కొనసాగిన యాత్ర



**ఎల్బీనగర్, ఏప్రిల్ 7 (జనం సాక్షి) :** భద్రాచలంలో ఈనెల 17వ తేదీన జరగనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి సగర వంశ చక్రవర్తి శ్రీరాముని వంశీయులైన సగర/ ఉప్పరులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, వడిబియ్యం సమర్పించుట కొరకు హైదరాబాద్ లోని కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవాలయం నుంచి భద్రాచలం వరకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'మహా పాదయాత్ర' కార్యక్రమాన్ని చేపట్టారు.దానిలో బాగంగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమరెడ్డి,ధర్మకర్త ఛాతిరి మధు సాగర్ గార్లు ఘాన స్వాగతం పలికారు.ఉదయం కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు.తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర,యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మర్క సురేష్ సగర,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఛీర్ల విష్ణు సగర,బంగారి ఆంజనేయులు సగర,సగర సంఘం నాయకులు బూరుగుపల్లి గణేష్ సగర, ఎదుటి తిరుమలేష్ సగర లు పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ఈ పాదయాత్రను సుప్రీంకోర్టు న్యాయవాది, బోస్స్ వాన దేశం కౌన్సిలర్, హర్యానా రాష్ట్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది ఉదయ సగర, గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ చీర్లా శ్రీనివాస్ సగర, సగర భగీరథ ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సగర, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆర్.బి. ఆంజనేయులు సగర, యాదాద్రి అన్నదాన సత్ర సంఘం అధ్యక్షులు కెపి రాములు సగర, సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ జాతీయ సలహాదారులు చాతిరి వెంకట్రావు సగరలు ముఖ్య అతథులుగా హాజరై జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ సాల్ట్ మేకర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉదయ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, గౌరవాధ్యక్షులు వెంకటస్వామి సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, ప్రధాన కార్యదర్శి అతినారపు విజయలక్ష్మి సగర, రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర, రాష్ట్ర నాయకులు చిలుక శ్రీనివాస్ సగర, మోడల ఆంజనేయులు సగర, దిండి శేఖర్ సగర, పెద్దబుద్దుల సతీష్ సగర, వేముల వెంకటయ్య సగర, లక్ష్మణ్ సగర, దామోదర్ సగర, లావణ్య శ్రీరామ్ సగర, అమృత సగర, రాములు సగర, హన్మంతు సగర, బలరాం సగర, మర్క సతీష్ సగర, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ సగర, నల్గొండ జిల్లా అధ్యక్షులు గంట కృష్ణ సగర, వివిధ జిల్లాల సగర సంఘం నాయకులు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతీయ సంఘాల నాయకులు, యువజన, మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

**ముడిమ్యాల సొసైటీ చైర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్**

**చేవెళ్ల, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** మత సామరస్యానికి ప్రతీకగా ఇస్తార్ విందు అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పామేన భీంభరత్ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆదివారం ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఇస్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగలు కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు. ఇస్తార్ విందులు మత సామరస్యానికి ప్రతికంగా నిలుస్తాయన్నారు. హిందు, ముస్లిం సోదరభావానికి ప్రతిక ఇస్తార్ విందులన్నారు. ఉపవాస దీక్ష ముగించిన ముస్లింలకు ఇస్తార్ విందు ఇవ్వడం గొప్ప పుణ్యకార్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు మధుసూదన్ గుప్తా, గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, నాయకులు పడాల రాములు, వెంకట్ రెడ్డి, అత్తిల్లి రవీందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఉన్నారు.







రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏఐఎంఐఎం అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, టీఎంఆర్ ఈఐఎస్ వైస్ చైర్మన్ ఫహీముద్దీన్ ఖురేషీ, మాజీ ఎంపీ, ప్రముఖ క్రికెటర్ ఎండీ అజహరుద్దీన్‌తో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలసి ఇఫ్తార్ విందులో చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి **రాజేంద్రనగర్ (జనంసాక్షి)**



# మెట్టు సాయికుమార్‌కు ఘన సన్మానం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రాథమిక మత్స్య సహకార సంఘం సబ్జీ మండిలో తెలంగాణ మత్స్య సహకార ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ సమైక్య లిమిటెడ్ చైర్మన్‌గా మెట్టు సాయికుమార్‌ని ఎన్నుకున్న సందర్భంగా ఆయనను, హైదరాబాద్ మత్స్య శాఖ చైర్మన్ కొప్పు పద్మను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక మత్స్య సహకార సంఘం సబ్జీమండి అధ్యక్షులు కట్ట లింగం, ప్రధాన కార్యదర్శి మురారి రాంబాబు, ఉపాధ్యక్షులు మంగిలిపల్లి బాల నరసింహ, కోశాధికారి చెర్క బాబు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గుడుమని అభిమన్యు, కట్ట స్వామి, కుడుముల కుమార్, బాద రమేష్, చెర్క అరవింద్ కుమార్, సొసైటీ సహాయకులు పూస శేఖర్, పూస లక్ష్మీనారాయణ,గుర్రం రవి, పూస నరేందర్, చెర్క ఆనంద్ కుమార్, చెర్క రాఘవతో పాటు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.





# సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్

### తుక్కుగూడ జనజాతర విజయవంతంపై హర్షం

**సిటీబ్యూరో (జనంసాక్షి) :** తుక్కుగూడ జనజాతర విజయవంతం కావడంతో సీఎం రేవంత్ రెడ్డికి జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురావేసేలా కృషి చేసి రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా అందజేస్తామన్నారు. పాంచ్ న్యాయ్ పేరిట దేశ ప్రజల సంక్షేమం అభివృద్ధికై విడుదల చేసిన కాంగ్రెస్ మేనిఫెస్టో చూసి యావత్ దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి. విజయా రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రీతి అడుసుమిల్లికి కార్పొరేట్ క్వీన్ మిసెస్ ఇండియా కిరీటం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రతిష్టాత్మకమైన కార్పొరేట్ క్వీన్ మిసెస్ ఇండియా 2024, క్లాసిక్ మిసెస్ ఇండియా 2024 క్రౌన్ విన్నర్ కిరీటాన్ని డాక్టర్ ప్రీతి అడుసుమిల్లి పొందారు. మిసెస్ ఇండియా పేజెంట్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఇటీవల గుర్గాన్లో జరిగాయి. జాతీయ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించిన డాక్టర్ ప్రీతి అడుసుమిల్లి సెప్టెంబర్ 2023లో మిసెస్ ఇండియా తెలంగాణ రన్నరప్గా నిలిచారు. మిసెస్ ఇండియా అనేది వివాహిత మహిళలకు ఇచ్చే గౌరవనీయమైన బిరుదు. ఇది తమను తాము వ్యక్తీకరించుకోవడానికి ఒక వేదికగా నిలుస్తుంది. డెజాంజ్ సెలూన్, స్పా, కామిల్లె అల్బేన్ వంటి అంతర్జాతీయ ప్రసిద్ధ మేక్ఓవర్ బ్రాండ్లతో విజయవంతంగా భాగస్వామ్యం చేయడంలో ఆమె అత్యుత్తమ వ్యాపార చతురత, విశేషమైన విజయాలను గుర్తించింది.

# థాంక్యూ స్కై...

### తీవ్రమైన వేసవిలో బట్టర్ మిల్క్, దుస్తులు పంపిణీ



**హైదరాబాద్ (జనంసాక్షి) :**

తీవ్రమైన వేసవిలో ఇబ్బంది పడుతూ విధులు నిర్వహిస్తున్న ఆర్‌టిసి డ్రైవర్లు, కండెక్టర్లకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్టర్ మిల్క్, బిస్కెట్స్ అందించారు. రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, పాదచారులు, వాహనదారులకు బట్టర్ మిల్క్, దుస్తులు, నీళ్ల ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి డ్రైవర్లు, కండెక్టర్లు, వాహనదారులు, పాదచారులు, నిరాశ్రయులందరూ స్కై ఫౌండేషన్‌కు కృత్ఞతలు తెలియజేసారు. ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవకుమార్ మాట్లాడుతూ.. ఎండ తీవ్రత రోజురోజుకూ ఎక్కువవుతోందని, ప్రతి ఒక్కరు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నగరంలో అని ప్రధాన కూడళ్లలో, బస్టాండ్లలో చల్లని నీళ్లందించే సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సేవసభ్యులు హరీష్ కుమార్, అఖిల్ పాల్గొన్నారు.



# నిరుపేద ముస్లింలను ఆదుకుంటున్న వ్యాపారవేత్త

**వికారాబాద్ రూరల్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** వికారాబాద్ నియోజకవర్గంలో శివారెడ్డి పేటకు చెందిన సయ్యద్ ఇక్బాల్ అహ్మద్ అనే వ్యాపారవేత్త రంజాన్ మాసం పురస్కరించుకొని నిరుపేద ముస్లిం కుటుంబాలకు 2400 రంజాన్‌కు సంబంధించిన రేషన్ కిట్‌లు దాంతోపాటు ప్రతి ఒక్కరికి ఖర్చుల నిమిత్తం 1000 రూపాయలు పంపిణీ చేశారు. ఆదివారం రోజు కూడా నియోజకవర్గంలోని వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లి బూరుగుపల్లి ఆలంపల్లి రాజీవ్ గృహకల్ప సాకేత్ నగర్ కమలానగర్ గంగారం వార్డులలో సరఫరా చేశారు. ఈ కార్యక్రమం గత పది సంవత్సరాలు నుండి కొనసాగుతుందని రంజాన్ మాసంలోనే నిరుపేదలకు కుటుంబాలకు అండగా ఉండి సహాయం చేస్తే వేలాది రేట్ల పుణ్యం వస్తుందని అందుకే రంజాన్ మాసాన్ని ఎంచుకొని నిరంతరం ఇదే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. భగవంతుడు తనకు ఇచ్చిన ఆస్తిపాస్తులను పేదల కోసమే ఖర్చు చేస్తానని అన్నారు. తన వ్యాపారాల్లో వచ్చిన లాభాల్లో కొంతభాగం పేదల కోసం ఖర్చు చేస్తున్నానని తెలిపారు. సయ్యద్ ఇర్ఫాల్ అహ్మద్ పలువురు ముస్లిం పెద్దలు ప్రజాప్రతినిధులు అభినందిస్తున్నారు.






## టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కీసర, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** నాగారం దమ్మాయిగూడ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మెడివిజన్ హాస్పిటల్ ఆదివారం ఈ శిబిరం ఏర్పాటు చేశారు. నాగారం మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డి ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాగారం దమ్మాయిగూడ టీచర్స్ వెల్ఫేర్ అధ్యక్షుడు మర్రెడ్డి, హనుమంత్ రెడ్డి, శ్యాంసుందర్, సిద్ధులు, రమేష్ , సంఘ సభ్యులు పాల్గొనినారు. టీచర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయం అని, అసోసియేషన్ ఇంకా ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేయాలని మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డి కోరారు.

## సిపిఐలో చేరికలు



**శంషాబాద్ (జనంసాక్షి) :** వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు సిపిఐ పార్టీలో చేరారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలానికి సంబంధించిన ప్రజాసంఘాల నాయకులు వివిధ రాజకీయ నాయకులు ఆదివారం సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి ఆధ్వర్యంలో సిపిఐ లో చేరారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఆర్ యాదగిరి సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి మాట్లాడుతూ నిరంతరం పేదలకు పక్షాన పోరాడే కమ్యూనిస్టు పార్టీలను ప్రజలు ఆదరించి హక్కును చేర్చుకోవాలన్నారు. ఈ మండలంలో కార్మికుడికి అన్యాయం జరిగినా కష్టజీవికి అన్యాయం జరిగినా ముందుగా స్పందించే పార్టీ సిపిఐ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. కార్మికుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉన్నదని రైతుల పోరాటాలకు కూలీల పోరాటాలకు ప్రత్యక్షంగా నాయకత్వం వహించి అనేక సమస్యలు పరిష్కరించిన ఘనత కమ్యూనిస్టు పార్టీ దే అన్నారు. సిపిఐ అనుబంధ సంఘాలలో వివిధ గ్రామాల ప్రజలు చేరడానికి సిద్ధంగా ఉన్నారని వారందరిని ఏఐటియుసి మరియు సిపిఐ లో చేర్చుకొని భవిష్యత్తు ఉద్యమాలకు పునాదులు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు అన్యపు ప్రభు, అనిత, రాజు, యేసు, రాయన్న, నరసింహులు ,బాలరాజు, శ్రీనివాసులు, మోహన్, బాలయ్య ,హుస్సేన్ ,జాన్ విజ్జి పార్టీలో చేరారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన రాహుల్ రెడ్డి



**కీసర, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** నాగారం మున్సిపాలిటీ పరిధిలో గోపాల్ అనే వ్యక్తి మృతిచెందడంతో వారి అంత్యక్రియలకు భాజపా యువ నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి ఐదు వేల ఆర్థిక సాయం అందించారు. యువసేన తరపున గోపాల్ తండ్రి బాలరాజుకు ఈ నగదును అందించారు. ఈ మేరకు బాధితుడికి నాయకులు రాకేష్ యాదవ్, నరసింహ యాదవ్ నగదును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

### కౌన్సిలర్ గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్
### ట్రినిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కీసర, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కౌన్సిలర్ గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్ అన్నారు. ట్రినిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నాగారం మున్సిపాలిటీ ఏడవ వార్డులోని రేణుక ఎల్లమ్మ కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ను కౌన్సిలర్ ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాన్ని కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 120 మంది బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ హాస్పటల్ సిబ్బంది, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.






## వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### కౌన్సిలర్ కౌకుట్ల మమతా కృష్ణారెడ్డి

**కీసర, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** నాగారం మున్సిపాలిటీలోని 8వ వార్డు పరిధిలో సాయి నగర్ ప్రధాన రహదారిలో కౌకుంట్ల నరసింహారెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రం ను కౌన్సిలర్ కౌకుట్ల మమతా కృష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వార్డు నాయకులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువతకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ఈ రోజు వరల్డ్ హెల్త్ డే సందర్భంగా అందరూ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండు వేసవిలో ప్రజలందరూ ముఖ్యంగా పెద్దలు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ చలివెంద్రం ద్వారా తాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాయకులు, యువత పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన పగడాల కనకయ్య మెమోరియల్ ట్రస్ట్

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్07(జనంసాక్షి):** యాచారం మండలం కుర్మిద్ద గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన మంగలి అలివేలు కుటుంబ సభ్యులను ఆదివారం పగడాల కనకయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ పగడాల ముత్తు పలువురు గ్రామస్తులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి నెల కుటుంబానికి సరిపడా నిత్యవసర సరుకులు అందజేస్తామన్నారు. మృతురాలి కూతుర్ల విద్యకు, సంబంధించిన పూర్తి బాధ్యత తనదేనని, చిన్న వయసులోనే పనులు చేయకుండా చదువుకోవాలని అన్నారు. వాళ్ల కుటుంబ బాధ్యత తనదేనని అన్నారు. నిరుపేద కుటుంబాలకు నిరంతరం ఉండగా ఉంటానని అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 10000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కామేటి బాల్ రాజ్, కామేటి నర్సిహ్మా, అనేమొని లింగం, నవీన్, ప్రకాష్, శివశంకర్, భాను పాల్గొన్నారు.



## కీసర ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరం

### సద్వినియోగం చేసుకోవాలని రామీడి స్వప్నా విజయ్ రెడ్డి విజ్ఞప్తి
### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సన్ సీడ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ అన్వేష్



**కీసర, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** కీసర గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు రామీడి స్వప్నా విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కాప్రా, ఏఎస్ రావు నగర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరం కీసర గ్రామ పంచాయతీ పరిధిలోని కళ్యాణమంటపంలో నిర్వహించారు. సన్ సీడ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ అన్వేష్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ.. కీసర గ్రామ ప్రజలు వైద్యశిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నందుకు అభినందించారు. తమ హాస్పిటల్ తరపున లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. మాజీ వార్డు సభ్యురాలు రామీడి స్వప్నా విజయ్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్తులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో ప్లానెట్ ఆప్టికల్స్ డాక్టర్లు కంటి పరీక్షలు చేసి 17 మంది కాటరాక్ట్ రోగులకు ఆపరేషన్ ఏర్పాట్లు చేశారు. పద్మసాయి డెంటల్ నుండి డాక్టర్ దినేష్ నాయకత్వంలో దంత పరీక్షలు చేశారు. సన్ సీడ్ హాస్పిటల్ డాక్టర్లు బిపి, షుగర్‌తో పాటు జనరల్ పరీక్షలు చేసి రోగులందరికి ఉచితంగా మందులను అందజేశారు. చెవి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 150మంది పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ తరపున విజయకుమార్ కంతేటి, చనమోలు వరప్రసాద్, శ్రీదేవి, రవికుమార్, సూర్యదేవర సంజన, కాంగ్రెస్ పార్టీ కేసర మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ రెడ్డి, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.



## ఏకగ్రీవంగా రెండోసారి రాజ్‌పుత్ సమాజ సంఘ అధ్యక్షులుగా మహేష్ ఠాకూర్



**తాండూరు ఏప్రిల్ 7(జనంసాక్షి)** రాజ్ పుత్ సమాజ సంఘ అధ్యక్షులుగా రెండు సంవత్సరాల పదవి కాలం ముగియడంతో ఆదివారం సమాజ సభ్యులు తాండూరు పట్టణం ఇందిరానగర్ లోని భవాని మాత ఆలయంలో కమిటీ సమావేశం నిర్వహించారు. రెండు సంవత్సరాల పదవి కాలంలో ఎనలేని సేవలందించిన మహేష్ ఠాకూర్ కి సమాజ సభ్యులు అభినందిస్తూ మరో సారి ఏకగ్రీవంగా అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించారు. సమాజ సభ్యులు మాట్లాడుతూ ఈసారి గతంలో కన్నా ఇంకా మెరువైన సేవలు అందించాలని కోరారు. ప్రతిక్షణం అధ్యక్షుడికి వెన్నంటూ ఉండి ప్రతి కార్యకలాపాలలో పాలుపంచుకున్న మహేష్ ఠాకూర్ అధ్యక్ష కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. కమిటీ సభ్యుల పదవి కాలం కూడా ముగియడంతో అనివార్య కారణాల వల్ల కమిటీ సభ్యులను ఎన్నుకోవడంలో కాస్త ఆలస్యం అవుతుందని తెలిపారు. త్వరలో కమిటీ సభ్యుల పేర్లను వెల్లడిస్తామని సమాజా అధ్యక్షులు,సమాజ సభ్యులు తెలిపారు. రెండవ సారి ఎన్నికైన మహేష్ ఠాకూర్ ని శాలువా పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ రామ్‌నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులకి రఫీచే సన్మాన సత్కారం



**శేరిలింగంపల్లి, ఏప్రిల్7(జనంసాక్షి) :** కొండాపూర్ డివిజన్ పరిధిలో శ్రీ రామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ యూత్ మాజీ అధ్యక్షులు మరియు నూతన కమిటీ జాయింట్ సెక్రెటరీ రఫీ ఆధ్వర్యంలో నూతనంగా నియమించబడ్డ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. శివకుమార్ ను వైస్ ప్రెసిడెంట్లు విజయ్ భాస్కర్ రెడ్డి. వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి వెంకటరమణ. కోశాధికారి చంద్రమౌళి. జాయింట్ సెక్రెటరీ డాక్టర్ మల్లేష్ లను రఫీ ఘనంగా సన్మానం చేశారు. నాయుడు, సైదులు కార్య వర్గ సభ్యుల ను ఘనంగా శాలువా తో పూలమాలతో నూతన సభ్యుల నూ సన్మానించారు. శ్రీ రామ్ నగర్ కాలనీ వాసుల ప్రధానమైన సమస్యలు తీర్చికాలనీ అభివృద్ధి కోసం అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పని చేసి కాలనీ కి వన్నె తెచ్చే విధంగా మీ పని తీరు ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మాట్లడుతూ ఎన్నుకున్న కాలనీ వాసుల సూచన, సలహాలు తీసుకుని చిత్త శుద్ధితో అభివృద్ధి పనులు పూర్తి చేసి మీ మెప్పును పొందుతాం అని అన్నారు.

# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

## రాష్ట్ర మైనార్టీ రెసిడెన్షియల్ విభాగం చైర్మన్ ఫయిమ్ ఖురేషి





**రాజేంద్రనగర్ (జనంసాక్షి) :** ఇఫ్తార్ విందులు మతసామరస్యాన్ని చాటుతున్నాయని రాష్ట్ర మైనార్టీ రెసిడెన్షియల్ విభాగం చైర్మన్ ఫయిమ్ ఖురేషి అన్నారు. ఆదివారం సాయంత్రం శివరాం పల్లి లోని ఎస్ ఎన్ సి కన్వెన్షన్ హాల్లో ఆయన ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, రంజిత్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలు అనంతరం ఇఫ్తార్ విందు ప్రారంభించారు. ఒకరినొకరు ఖర్జూరం తినిపించుకొని ఆప్యాయంగా ఆలింగణం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు ఏఐసిసి సెక్రెటరీ రోహిత్ చౌదరి ,హాజరుద్దీన్ , అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , జలపల్లి నరేందర్ , సానం శ్రీనివాస్ గౌడ్ , సిద్దేశ్వర్ , దప్పు నవీన్ కుమార్ , బి బ్లాక్ అధ్యక్షులు ఏండి ఖలీద్ , ధనంజయ , తాజుద్దీన్ , ఇస్మాయిల్, ఎమ్మెల్సీలు రాజ్యసభ సభ్యులు పాల్గొన్నారు.



**ఇఫ్తార్ విందులో జేబుదొంగ హల్‌చల్**

ఇఫ్తార్ విందులో నాయకులు ప్రజలు బిజీగా గడుపుతున్న సమయంలో ఇదే అదునుగా భావించిన ఓ కేటుగాడు విఐపి ల స్టేజ్ పైకి ఎక్కి హడావిడి చేసి వీఐపీల జేబులకే కన్నం వేశాడు. 8 సెల్‌ఫోన్లు, రూ.50 వేలు నగదును కొట్టేసి జారుతుండగా కొంతమంది కార్యకర్తలు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. సంఘటన స్థలంలో ఉన్న అత్తాపూర్ పోలీసులు నిందుతున్ని అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేశారు.

# కాంగ్రెస్‌ది దిక్కుమాలిన మేనిఫెస్టో

**బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ**



**హైదరాబాద్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** కాంగ్రెస్ మేనిఫెస్టోపై బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ కీలక వ్యాఖ్యలు చేశారు. నిన్న కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో దిక్కుమాలిన మేనిఫెస్టో అని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేశారు.. ఐదు న్యాయాలతో దేశ ప్రజలను మోసం చేసేందుకు సిద్ధం అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను బొంద పెట్టారని రాణి రుద్రమ మండిపడ్డారు. దేశ ప్రజలు మోడీకి ఓటు వేయాలని చూస్తున్నారు.. రాహుల్ గాంధీని ఆదర్శంగా తీసుకొని ఇవాల్టి నుంచి కార్లు, హెలికాప్టర్లు వాడకుండా కాలి నడకనే పరిపాలన సాగించాలని కోరారు. మరోవైపు.. రైతులు ఆగం అవుతుంటే, ఉప్పల్ స్టేడియంలో క్రికెట్ చూసుకుంటా రేవంత్ రెడ్డి ఎంజాయ్ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశం ఆగం అయ్యిందని ఆమె పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో మోడీ ఒక సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేశారని రాణి రుద్రమ దేవి తెలిపారు. యువ న్యాయ్ గ్యారెంటీలో పొందుపరిచిన గిగ్ ఉద్యోగత అంటే ఏంటో రేవంత్ కు తెలుసా..? అని ప్రశ్నించారు. పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలపై రేవంత్ రెడ్డి ఓపెన్ డిబేట్ కు రావాలన్నారు. కరోనా కష్ట కాలంలో ఆత్మనిర్భర్ భారత్ తో ప్రతి పౌరుడికి మోడీ భద్రత కల్పించారన్నారు. వంద రోజుల్లో ఏం చేశారో ప్రజలకు చెప్పి రేవంత్ రెడ్డి ఓట్లు అడగాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లను తామే ఇచ్చినట్టుగా.. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని, కేంద్ర ప్రభుత్వ సహాయం లేకుండా రేవంత్ రెడ్డి ఒక్క ఇల్లు కట్టి చూయించాలని సవాల్ చేస్తున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ ప్రకటించిన ఐదు న్యాయాలు కనపడని ఆత్మల లాంటివేనని విమర్శించారు. ఉచిత ప్రయాణం తప్ప మీరు చేసిందేంటి..? ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో ఆర్టీసీ సంస్థ దివాలా తీసే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయనందుకు కాంగ్రెస్ నేతలంతా సిగ్గుపడాలని రాణి రుద్రమ దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయని ఆరోపించారు. గాంధీలు తప్ప కాంగ్రెస్ లో ఏ సామాజిక వర్గం బాగుపడింది లేదన్నారు. మా మోడీ బీసీ.. కాంగ్రెస్ లో బీసీ ముఖ్యమంత్రి, బీసీ ప్రధాన మంత్రి ఒక్కరైనా ఉన్నారా..? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన గ్యారెంటీలపై దృష్టి పెట్టాలి.. బీఆర్ఎస్, కాంగ్రెస్ లు కలిసి ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నం చేస్తే బీజేపీగా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసేంత వరకు వెంటాడుతామని ఆమె పేర్కొన్నారు.

# చిన్నారులను సన్మానించిన మైనారిటీ నాయకులు



**కొడంగల్ ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ కొడంగల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్ ఖాన్,మైనారిటీ నాయకులు ఉపవాస దీక్షలు చేపట్టిన చిన్నారులను శనివారం రోజు రాత్రి షబ్ ఏ ఖదర్ సందర్బంగా మక్కా మస్జీద్ లో చిన్నారులను ఆయన సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎస్ ఎం.గౌసన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్రెడ్డి రంగారెడ్డి ని కలిసిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్07(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి , వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి ఈ సందర్భంగా తమ ఎన్నికకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ మహా పడిపూజ



**తాండూరు ఏప్రిల్ 7(జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో హనుమాన్ దీక్ష సమితి సభ్యుల సహకారంతో అనిల్ గురుస్వామి స్వగృహంలో పట్టణంలోని మిత్రా నగర్లో హనుమాన్ మహా పడిపూజ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహా పడిపూజ మహోత్సవంలో స్వామివారికి అభిషేకం మరియు ఐదుమెట్లతో పడిని ఏర్పాటు చేసి పంచముఖి ఆంజనేయ స్వామికి చక్కటి అలంకరణ చేయడం జరిగింది. ఈ పూజ కార్యక్రమంలో 30 మంది కి పైగా హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణంతో పాటు భజన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా గురు స్వామి మాట్లాడుతూ 17 సంవత్సరాల తర్వాత హనుమాన్ పడిపూజ నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు.ప్రతి ఒక్కరు హనుమాన్ మాల ధరించి 41 రోజులు దీక్ష చేస్తే సత్ఫలితాలు లభిస్తాయని తెలిపారు. అదేవిధంగా, వారి కుటుంబానికి ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో జైశ్రీరామ్ అశోక్ గురుస్వామి, చంద్రకాంత్ శాస్త్రి, దీక్ష సమితి లీగల్ అడ్వైజర్ గుండప్ప అడ్వకేట్, విజయ్ స్వామి,నరేష్ స్వామి, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.